# అశోకుని 13వ శిలా శాసనం దేన్ని తెలియజేస్తుంది?

వివరణాత్మక సమాధానాలతో (అన్ని రకాల పోటీ పరీక్షలకు ఉపయుక్తం)

జనరల్ స్టడీస్



**11. లింగాయత్‌ల ప్రస్తావనతో కింది వాటిలో సరైనవి?**

1. లింగాయత్‌లు 12వ శతాబ్దానికి చెందిన సంఘ సంస్కర్త బసవన్న అనుచరులు
2. వారిని విష్ణువులుగా పరిగణిస్తారు

సరైన సమాధానాన్ని ఎంచుకోండి.

ఎ) 1 బి) 2
సి) 1, 2 డి) 1, 2 కాదు

**సమాధానం: ఎ**

**వివరణ:** లింగాయత్‌లు 12వ శతాబ్దానికి చెందిన సంఘ సంస్కర్త బసవన్న అనుచరులు. ఆయన భక్తి ఉద్యమం ద్వారా ప్రేరణ పొందారు. బిజ్జల రాజు-II ఆస్థానంలో బసవన్న ఒక కోశాధికారి. బసవన్న బ్రాహ్మణ ఆచారాలను, ఆలయ పూజలను తిరస్కరించాడు. కుల రహిత, వివక్ష లేని, స్త్రీ పురుషులకు సమాన అవకాశాలు ఉండే సమాజాన్ని రూపొందించడానికి కృషి చేశాడు. లింగాయత్‌లను శైవులుగా పరిగణిస్తారు.

**12. హుమాయూన్ సమాధికి సంబంధించి కింది ప్రకటనలను పరిగణించండి.**

1. దీన్ని 1570లో అతని కుమారుడు, మూడో మొఘల్ చక్రవర్తి అక్బర్ నిర్మించాడు
2. హుమాయూన్ తోట-సమాధిని 'మొఘలుల వసతి గృహం' అని కూడా అంటారు
3. ఇది యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశం

**పై స్టేట్‌మెంట్లలో ఎన్ని సరైనవి?**

ఎ) ఒకటి బి) రెండు
సి) మూడు డి) ఏదీ కాదు

**సమాధానం: బి**

**వివరణ:** స్టేట్‌మెంట్-1 సరైనది కాదు: భారతదేశ రెండో మొఘల్ చక్రవర్తి హుమాయూన్ సమాధిని అతని భార్య బిగా బేగం (హజ్జీ బేగం) 1569-70లో, అతను మరణించిన 14 సంవత్సరాల తర్వాత నిర్మించారు.

**స్టేట్‌మెంట్-2,:** స్టేట్‌మెంట్-3 సరైనవి: హుమాయూన్ తోట-సమాధిని 'మొఘలుల వసతి గృహం' అని కూడా పిలుస్తారు.

- ఈ సమాధి 14వ శతాబ్దపు సూఫీ హజ్రత్ నిజాముద్దీన్ ఔలియా పుణ్యక్షేత్రం వద్ద కేంద్రీకృతమై ఉంది. ఇది అత్యంత ముఖ్యమైన పురావస్తు నేపథ్యంలో ఉంది.
- 1993లో ఇది యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా ప్రకటించబడింది.

**13. సంగం కవిత్వానికి సంబంధించి కింది వాక్యాలను పరిశీలించండి.**

1. సంగం సాహిత్యంలోని పురం కవిత్వానికి ప్రేమే ఇతివృత్తంగా ఉండేది
2. మహిళా కవులు కూడా సంగం సాహిత్యానికి తోడ్పడ్డారు
3. సంగం కవులు వివిధ సామాజిక, వృత్తి నేపథ్యాల నుంచి వచ్చారు

**పై స్టేట్‌మెంట్లలో ఎన్ని సరైనవి?**

ఎ) 1 బి) 1, 2
సి) 2, 3 డి) 1, 2, 3

**సమాధానం: సి**

**వివరణ:** సంగం సాహిత్యంలోని పద్యాలు రెండు రకాలు: ఆకం, పురం.

- ఆకం కవితలు ప్రేమను ఇతివృత్తంగా కలిగి ఉండగా, పురం కవితలు ఎక్కువగా యుద్ధం గురించి ఉంటాయి. ప్రేమతో పాటు మంచి, చెడులు, సమాజం, రాజ్యం వంటి అన్ని రకాల ఇతివృత్తాలను చర్చించే 'ప్రజా కవిత్వం'గా పురం కవితలను అభివర్ణిస్తారు. అందువల్ల స్టేట్‌మెంట్ 1 తప్పు.
- ఈ సంకలనాల్లో 473 మంది కవులకు చెందిన మొత్తం 2,381 కవితలు ఉన్నాయి. వీరిలో 30 మంది మహిళలు ఉన్నారు. అందువల్ల స్టేట్‌మెంట్ 2 సరైనది.
- పట్టణాలు, పల్లెల నుంచి వచ్చిన కవులు విభిన్న సామాజిక, వృత్తి నేపథ్యాలు కలిగి ఉన్నారు. వారిలో ఉపాధ్యాయులు, వ్యాపారులు, వడ్రంగులు, జ్యోతిష్కులు, స్వర్ణకారులు, కమ్మరిలు, సైనికులు, మంత్రులు, రాజులు ఉన్నారు. వైవిధ్యమైన ఇతివృత్తాలు, రచనా నైపుణ్యం కారణంగా సంగం కవితలు ఆ కాలంలోని దైనందిన జీవితం గురించి అవగాహనను ఏర్పరుస్తాయి. అందువల్ల స్టేట్‌మెంట్-3 సరైనది.

**14. అమీర్ ఖుస్రోకు సంబంధించి కింది వాటిలో ఏవి సరైనవి?**

1. హిందుస్తానీ సంగీతం ఖవ్వాలి రూపాన్ని అభివృద్ధి చేశారు
2. ఇతడు ఉర్దూ, సంస్కృత భాషల్లో రాశాడు
3. సితార్ ఆవిష్కరణకు ఆయనే కారణమని చెబుతారు

ఎ) 1, 2, 3 బి) 1, 2
సి) 1, 3 డి) 2, 3

**సమాధానం: సి**

**వివరణ:** అమీర్ ఖుస్రో పర్షియన్ పండితుడు, బిజ్ భాష, సంస్కృతం కూడా నేర్చుకున్నాడు.

- ఇతడు ఖవ్వాలి, తరానాలను రచించాడు. పర్షియన్, బిజ్ భాషల్లో రాశాడు.
- ఖవ్వాలి పుట్టుకకు, సితార్ ఆవిష్కరణకు ఆయనే కారణమని చెబుతారు.
- గజల్ శైలి పాటను భారతదేశానికి పరిచయం చేసిన ఘనత ఆయనదే.

**15. దక్షిణాపథానికి అధిపతులుగా పేరొందిన రాజవంశం ఏది?**

ఎ) చాళుక్యులు బి) సంగం చోళులు
సి) శాతవాహనులు డి) రాష్ట్రకూటులు

**సమాధానం: సి**

**వివరణ:** దక్షిణాపథం అంటే దక్షిణానికి వెళ్లే మార్గం. ఈ మార్గం శాతవాహనుల ఆధీనంలో ఉన్న భూభాగం గుండా వెళ్లడంతో వారిని దక్షిణాపథుల అధిపతులుగా భావించేవారు.

**16. కింది వాటిలో ఏది సరిగ్గా సరిపోతుంది?**

1. థానేశ్వర్ - ఉత్తరప్రదేశ్
2. సువర్ణగిరి - కర్ణాటక
3. గిర్నార్ - గుజరాత్

ఎ) 1, 2 బి) 2, 3
సి) 1, 3 డి) 1, 2, 3

**సమాధానం: బి**

**వివరణ:** పుష్యభూతి వంశానికి చెందిన హర్షవర్ధనుని రాజధాని థానేశ్వర్ (థానేసర్). ఇది ప్రస్తుతం హర్యానాలో ఉంది. కాబట్టి తొలి జత తప్పు. సువర్ణగిరి మౌర్య సామ్రాజ్యానికి దక్షిణ రాజధాని. ఇది కర్ణాటకలో ఉంది. ఇది రెండో జత సరైనది. అశోక శిలా శాసనాలు, జైన దేవాలయాలకు గిర్నార్ ప్రసిద్ధి చెందింది. ఇది గుజరాత్‌లో ఉంది. కాబట్టి మూడో జత సరైనది.

**17. అశోకుని 13వ శిలా శాసనం అన్ని శిలా శాసనాల్లో పొడవైనది. కింది వాటిలో దేన్ని వివరిస్తుంది?**

ఎ) ధర్మ విధానం బి) కళింగ యుద్ధం
సి) వర్గాల మధ్య సహనం
డి) శిలా శాసనాల ఉద్దేశం

**సమాధానం: బి**

**వివరణ:** క్రీస్తు పూర్వం 261 సంవత్సరంలో అశోకుడు (268-233) భారతదేశ తూర్పు తీరంలో కళింగ పట్టణాన్ని జయించడం గురించి 13వ శిలా శాసనం చెబుతుంది. ఇది భారతదేశానికి, ప్రపంచ చరిత్రకు అత్యంత చారిత్రక ప్రాముఖ్యత కలిగిన సంఘటన.

**18. కింది వాటిలో భారతదేశ శాస్త్రీయ నృత్యం కానిది ఏది?**

ఎ) కథక్ బి) సతియా
సి) మణిపురి డి) భాంగ్రా

**సమాధానం: డి**

**వివరణ:** భారతదేశంలో భరతనాట్యం, కథక్, కూచిపూడి, ఒడిస్సీ, కథాకళి, సతియా, మణిపురి, మోహినిఆట్టంలను శాస్త్రీయ నృత్యాలుగా సంగీత నాటక అకాడమీ గుర్తించింది.

**19. నాలుగు మహోన్నత సత్యాలు కింది వాటిలో ఏ మత అత్యంత ప్రాథమిక సత్యాల్లో ఒకటి?**

ఎ) జైన మతం బి) బౌద్ధం
సి) ఇస్లాం డి) హిందూ మతం

**సమాధానం: బి**

**వివరణ:** బౌద్ధమతంలో నాలుగు ఉదాత్త సత్యాలు ఉన్నాయి. లోకమంతా దుఃఖంతో నిండిపోయింది. కోరికే దుఃఖానికి కారణం. కోరికను జయిస్తే దుఃఖాలన్నీ తొలగిపోతాయి. ఎనిమిది మార్గాలను అనుసరించడం ద్వారా కోరికను జయించవచ్చు (అష్టాంగ మార్గం).

**20. లావణి ఏ రాష్ట్రంలో ఆచరించే నృత్యం, సంగీతం అత్యంత ప్రాచుర్యం పొందిన రూపాల్లో ఒకటి?**

ఎ) మహారాష్ట్ర బి) బీహార్
సి) గుజరాత్ డి) ఆంధ్రప్రదేశ్

**సమాధానం: ఎ**

**వివరణ:** లావణి మహారాష్ట్రలో ఉద్భవించిన ఒక నృత్య రూపం. ఇది దాని శక్తిమంతమైన నృత్య కదలికలకు, అలాగే రంగురంగుల దుస్తులు, దాంతో పాటు వచ్చే సంప్రదాయ సంగీతానికి ప్రసిద్ధి చెందింది. లావణిని సాధారణంగా మహిళా నృత్యకారులు పదర్శిస్తారు. వారు సంప్రదాయ భారతీయ డమ్ అయిన ఢోలక్‌కు అనుగుణంగా పాడతారు. నృత్యం చేస్తారు. ఈ నృత్యం తరచుగా రాష్ట్ర జానపద సంప్రదాయంతో ముడిపడి ఉంది. ఇది తరచూగా పండుగలు, ఇతర వేడుకల్లో ప్రదర్శించబడుతుంది.


కె.భాస్కర్ గుప్తా
హైదరాబాద్




## గంగా-సింధూ నదీ మైదానం

- రెండు కోట్ల సంవత్సరాల క్రితం తక్కువ లోతు ఉన్న పళ్లెం మాదిరిగా ఉంది.
- హిమాలయ నదులైన గంగా, సింధూ, బ్రహ్మపుత్ర నదులు, వాటి ఉపనదులు తీసుకొచ్చిన వివిధ రకాల ఒండ్రుమట్టితో విశాల ఉత్తర మైదానం ఏర్పడింది.
- భారతదేశంలోని గంగా-సింధూ నది మైదానం ప్రధానంగా మూడు భాగాలు
  1. పశ్చిమ భాగం, 2 మధ్య భాగం,
  3. తూర్పు భాగం
- పశ్చిమ భాగం- సింధూ నది ఉప నదులైన జీలం, చీనాబ్, రావి, బియాస్, సట్లెజ్ ప్రవహిస్తాయి. పాకిస్థాన్‌లో అధిక భాగం ఉంది. భారతదేశంలోని పంజాబ్, హర్యానాలో ఉంది.
- మధ్య భాగం- గంగా, యమున, సోన్, కోసి, ఘగ్గర్, తీస్తా నదులు ప్రవహిస్తాయి. ప్రధానంగా ఉత్తరప్రదేశ్, బీహార్, కొంత హర్యానా, జార్ఖండ్, పశ్చిమబెంగాల్‌లో మైదానం విస్తరించి ఉంది.
- తూర్పు భాగం- బ్రహ్మపుత్ర నది ప్రవహిస్తుంది. అసోంలోని బ్రహ్మపుత్ర లోయలో విస్తరించి ఉంది. ఇది బ్రహ్మపుత్ర వల్ల ఏర్పడింది.

**గంగా-సింధూ మైదానం ఉపరితల స్వరూపం**

- బాబర్- శివాలిక్ పర్వత పాదాల వద్ద 8-16 కి.మీ ప్రాంతంలో నిక్షేపించిన రాళ్లు, గులకరాళ్లతో కూడిన సచ్ఛిద్ర మండలం. ఇవి సచ్ఛిద్రంగా ఉండి చిన్న నదులు, వాగులు దీని నుంచి ప్రవహిస్తాయి.
- టెరాయి- బాబర్ మండలం కింద ఏర్పడిన చిత్తడి నేలలతో కూడిన ప్రాంతం.
- ఒకప్పుడు దట్టమైన అడవులు, వైవిధ్య భరితమైన వన్యప్రాణులుండేవి. దేశ విభజన సమయంలో వలస వచ్చిన వారి కోసం ఈ ప్రాంతాన్ని వ్యవసాయ భూములుగా మార్చారు.
- ఒండ్రుమట్టి- టెరాయి ప్రాంతానికి దక్షిణ భాగంలో ఉన్నాయి. ఇవి సారవంతమైనవి.

మీకు తెలుసా?

పురాతన ఒండ్రుమట్టిని బంగర్ అని, నవీన ఒండ్రు మట్టిని ఖాదర్ అని అంటారు.

**ద్వీపకల్ప పీఠభూమి**

- దీనికి మూడువైపుల సముద్రాలు ఉండటం వల్ల ద్వీపకల్ప పీఠభూమి అని అంటారు.
- ఇది ప్రధానంగా స్ఫటికాకార, కఠినమైన అగ్ని శిలలు, రూపాంతర శిలలను కలిగి ఉంది.
- ఈ పీఠభూమిలో లోహ, అలోహ ఖనిజ వనరులు పెద్ద మొత్తంలో ఉన్నాయి.
- ద్వీపకల్ప పీఠభూమి తూర్పు వైపు కొద్దిగా వాలి ఉంటుంది.
- చుట్టూ గుండ్రటి కొండలతో తక్కువ లోతు ఉండే వెడల్పాటి లోయలున్నాయి.
- తూర్పున తూర్పు కనుమలు, పశ్చిమాన పశ్చిమ కనుమలు, దక్షిణాన కన్యాకుమారి అగ్రం సరిహద్దులుగా ఉన్నాయి.
- ద్వీపకల్ప పీఠభూమిని ప్రధానంగా రెండు రకాలుగా విభజిస్తారు.
- మధ్య ఉన్నత భూములు (మాళ్వా పీఠభూమి), దక్కన్ పీఠభూమి

**మాళ్వా పీఠభూమి**

- గంగా మైదానానికి దక్షిణాన, నర్మదా నదికి ఉత్తరాన మధ్య ఉన్నత భూములున్నాయి. ఈ భూముల్లో గల ప్రధాన పీఠభూములు పశ్చిమ వైపు మాళ్వా పీఠభూమి, తూర్పున చోటా నాగపూర్ పీఠభూమి ఉన్నాయి.
- గంగా మైదానంతో పోలిస్తే ఈ పీఠభూమి ప్రాంతం పొడిగా ఉంటుంది.
- ఇక్కడివి జీవ నదులు కావు. రెండో పంట కోసం చెరువులు, బోరుబావులపై ఆధారపడాల్సి ఉంటుంది.
- ఇక్కడ నదులు ఉత్తరం వైపు ప్రవహిస్తాయి.
- చోటా నాగపూర్ పీఠభూమి ఖనిజ వనరులను సమృద్ధిగా కలిగి ఉంది.

**దక్కన్ పీఠభూమి**

- నర్మదా నదికి దక్షిణాన ఉన్న త్రిభుజాకార ప్రాంతాన్ని దక్కన్ పీఠభూమి అని అంటారు. ఈ పీఠభూమికి ఉత్తరాన సాత్పురా పర్వతాలు, తూర్పులో కొంత భాగం మహదేవ్, కైమూరు, మైకాల్ శ్రేణుల్లో కొంత భాగం, తూర్పున తూర్పు కనుమలు, పశ్చిమాన పశ్చిమ కనుమలు, దక్షిణాన నీలగిరి పర్వతాలు సరిహద్దులుగా ఉన్నాయి.
- నీలగిరి పర్వతాల్లో ఎత్తయిన శిఖరం దొడబెట్ట- 2,637 మీ వేసవి విడిది ఊటి (ఉదకమండలం) నీలగిరి పర్వతాల్లో ఉంది.
- పశ్చిమ కనుమల్లో జన్మించిన గోదావరి, కృష్ణా నదులు పీఠభూమి గుండా ప్రయాణించి బంగాళాఖాతంలో కలుస్తున్నాయి.
- ద్వీపకల్ప పీఠభూమిలో అగ్నిపర్వత ప్రక్రియ వల్ల ఏర్పడిన నల్లరేగడి నేలలు ఉన్నాయి.

# 'గ్లోబల్ ఏఐ సమ్మిట్ 2024' ఎక్కడ నిర్వహించారు?

గ్రూప్స్ ప్రత్యేకం

కరెంట్ అఫైర్స్



1. **ఏ రాష్ట్ర ప్రభుత్వం అత్యాచారం కేసుల్లో ఉరిశిక్ష విధించేందుకు అపరాజిత బిల్లును ప్రతిపాదించింది?**
   1) మహారాష్ట్ర 2) పశ్చిమబెంగాల్
   3) ఏపీ 4) తెలంగాణ
2. **పిల్లలు, గ్రామస్థులను ఇబ్బందులకు గురి చేస్తున్న తోడేళ్లను పట్టుకునేందుకు 'ఆపరేషన్ భాడియా'ను ఏ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది?**
   1) ఉత్తర్‌ప్రదేశ్ 2) బీహార్
   3) ఉత్తరాఖండ్ 4) అసోం
3. **ఏ అంతర్జాతీయ సంస్థ 2024-25 ఆర్థిక సంవత్సరానికి దేశ ఆర్థిక వృద్ధి అంచనాను 7 శాతానికి పెంచింది?**
   1) ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్
   2) ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు
   3) వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్
   4) వరల్డ్ బ్యాంకు
4. **కేన్స్ సెమికాన్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.3,300 కోట్ల పెట్టుబడితో ఏ రాష్ట్రంలో కొత్త సెమీ కండక్టర్ యూనిట్‌ను ఏర్పాటు చేస్తుంది?**
   1) ఉత్తర్‌ప్రదేశ్ 2) ఉత్తరాఖండ్
   3) గుజరాత్ 4) తెలంగాణ
5. **వ్యవసాయ రంగంలో పరిశోధన, విద్య, వాతావరణ పునరుద్ధరణ, సహజ వనరుల నిర్వహణ, పశుసంపద, ఉద్యానవనాల వృద్ధితో పాటు డిజిటలైజేషన్‌పై దృష్టి పెట్టాలనే లక్ష్యంతో కేంద్ర మంత్రి వర్గం మొత్తం రూ.3,979 కోట్లతో ఎన్ని కొత్త పథకాలను ప్రకటించింది?**
   1) 8 2) 7
   3) 9 4) 10
6. **బృందావన్ గ్రామ్ పథకం ద్వారా ఎంపిక చేసిన గ్రామ పంచాయతీలను మోడల్ గ్రామాలుగా మార్చడం కోసం రక్షణ, గ్రామీణాభివృద్ధిపై ఏ రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది?**
   1) గుజరాత్ 2) తెలంగాణ
   3) మధ్యప్రదేశ్ 4) జార్ఖండ్
7. **2023-24 ఆర్థిక సంవత్సరానికి వార్షిక ఆదాయంలో రూ.10 లక్షల కోట్లతో ఏ కంపెనీ నిలిచింది?**
   1) టాటా కన్సల్టెన్సీ సర్వీస్
   2) ఎన్‌టీపీసీ లిమిటెడ్
   3) రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
   4) హిందుస్థాన్ యూనిలీవర్
8. **'అందరికీ ఏఐ పని చేయడం' అనే థీమ్‌తో గ్లోబల్ ఏఐ సమ్మిట్ ఏ నగరంలో జరిగింది?**
   1) హైదరాబాద్ 2) న్యూఢిల్లీ
   3) ఇండోర్ 4) జామ్‌నగర్
9. **అగ్రి-టెక్ స్టార్టప్‌లు, గ్రామీణ పరిశ్రమలకు మద్దతు ఇచ్చే లక్ష్యంతో రూ.750 కోట్ల అగ్రిష్యూర్ ఫండ్‌ను ప్రారంభించిన కేంద్ర మంత్రి?**
   1) రాజ్‌నాథ్ సింగ్
   2) నిర్మలా సీతారామన్
   3) ఎస్. జైశంకర్
   4) శివరాజ్ సింగ్ చౌహాన్
10. **ఫ్రెంచ్ సౌందర్య సాధనాల దిగ్గజం లోరియల్ పారిస్ తన కొత్త ప్రపంచ బ్రాండ్ అంబాసిడర్‌గా ఎవరిని ప్రకటించింది?**
    1) దీపికా పదుకొణె
    2) ఆలియా భట్
    3) కియారా అద్వానీ
    4) ప్రియాంక చోప్రా
11. **భారతీయ ఉన్నత విద్య ప్రపంచీకరణ లక్ష్యంతో 117 ఢిల్లీ ఏ దేశంలో కొత్త క్యాంపస్‌ను ప్రారంభించింది?**
    1) యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్
    2) సౌదీ అరేబియా
    3) కువైట్
    4) యునైటెడ్ స్టేట్స్
12. **ప్రతిష్ఠాత్మకమైన లార్డ్స్ క్రికెట్ గ్రౌండ్ జూన్ 11 నుంచి 15 వరకు (2025) వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్‌కు ఏ స్టేడియం ఆతిథ్యం ఇవ్వనుంది?**
    1) బర్మింగ్‌హామ్
    2) ఆమ్‌స్టర్‌డ్యామ్
    3) లండన్ 4) బెర్లిన్

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1. 2 | 2. 1 | 3. 4 | 4. 3 |
| 5. 2 | 6. 3 | 7. 3 | 8. 1 |
| 9. 4 | 10. 2 | 11. 1 | 12. 3 |

1. **స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత లా కమిషన్‌కు మొదటి చైర్మన్ ఎవరు?**
   1) Lord Thomas Babingtondence
   2) M.C. Setalvad
   3) Justice Ritu Raj Awasthi
   4) Sarvepalli Radhakrishnan
2. **భారతీయ జ్యోతిష్య ఖగోళ శాస్త్రం, వేద సాహిత్యంపై అత్యాధునిక వేద-30 మ్యూజియం నిర్మాణాన్ని ప్రకటించింది?**
   1) తెలంగాణ 2) ఏపీ
   3) ఉత్తరప్రదేశ్ 4) బీహార్
3. **జర్మనీ హన్నొవర్‌లో జరిగిన వరల్డ్ డఫ్ షూటింగ్ చాంపియన్‌షిప్‌లో 17 ఏళ్ల అనుయా ప్రసాద్ స్వర్ణం గెలుచుకుంది. ఆమె ఏ రాష్ట్రానికి చెందినవారు?**
   1) తెలంగాణ 2) ఏపీ
   3) ఉత్తరప్రదేశ్ 4) రాజస్థాన్
4. **అంతర్జాతీయ దాతృత్వ దినోత్సవం ఏటా ఎప్పుడు నిర్వహిస్తారు?**
   1) సెప్టెంబర్ 5 2) సెప్టెంబర్ 2
   3) ఆగస్టు 30 4) ఆగస్టు 29
5. **అసెంబ్లీ సభ్యుడు అత్యవసరమైన ప్రజా ప్రాముఖ్యత విషయాలను లేవనెత్తే జీరో అవర్‌ను ఏ రాష్ట్ర ప్రభుత్వం తన శాసన సభలో ప్రవేశపెడుతుంది?**
   1) రాజస్థాన్ 2) ఉత్తరాఖండ్
   3) మహారాష్ట్ర 4) తెలంగాణ
6. **'సేవ్ అమెరికా' అనే పుస్తకాన్ని ఎవరు రచించారు?**
   1) జో బైడెన్
   2) కమలా హారిస్
   3) మెలానియా ట్రంప్
   4) డొనాల్డ్ ట్రంప్
7. **భారతదేశం బ్రూనైతో మొదటిసారి దౌత్య సంబంధాలను ఏ సంవత్సరంలో ఏర్పరచుకుంది?**
   1) 1984 2) 1999
   3) 1945 4) 2000
8. **పార్టీ మారే ఎమ్మెల్యేలకు పింఛను వద్దని ఏ రాష్ట్ర ప్రభుత్వం బిల్లును ఆమోదించింది?**
   1) రాజస్థాన్ 2) ఉత్తరాఖండ్
   3) మహారాష్ట్ర 4) తెలంగాణ
9. **గ్రీన్ హైడ్రోజన్‌పై అంతర్జాతీయ సదస్సు రెండో ఎడిషన్‌ను ఏ దేశం నిర్వహించింది?**
   1) చైనా 2) యునైటెడ్ స్టేట్స్
   3) ఇండియా 4) బంగ్లాదేశ్
10. **ప్రపంచంలో ఆల్కహాలిక్ పానీయాల ఎగుమతుల్లో భారతదేశ స్థానం?**
    1) 39 2) 40 3) 37 4) 43
11. **కృష్ణన్ వెంకట్ సుబ్రమణియన్ ఏ బ్యాంకుకు ఎండీ, సీఈవోగా మూడేళ్ల పాటు నియమితులయ్యారు?**
    1) ఎగ్జిమ్ బ్యాంకు
    2) ఆర్‌బీఎల్ బ్యాంకు
    3) కొటక్ మహీంద్రా బ్యాంకు
    4) ఫెడరల్ బ్యాంకు
12. **సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్ ఎండీ, సీఈవోగా ఎవరు నియమితులయ్యారు?**
    1) కృష్ణన్ వెంకట్ సుబ్రమణియన్
    2) సుభాశ్రీ 3) మానిక్ చబ్రా
    4) నేహల్ వోరా
13. **ఫైనల్‌లో పెనాల్టీ షూటౌట్‌లో డిఫెండింగ్ చాంపియన్ మోహన్ బగాన్ సూపర్ జెయింట్‌ని 4-3 తేడాతో ఓడించి మొదటి డ్యురాండ్ కప్ టైటిల్‌ను గెలుచుకున్న జట్టు ఏది?**
    1) కేరళ బ్లాస్టర్స్ ఎఫ్‌సీ
    2) ముంబై సిటీ ఎఫ్‌సీ
    3) ఈస్ట్ బెంగాల్ ఎఫ్‌సీ
    4) నార్త్ ఈస్ట్ యునైటెడ్ ఎఫ్‌సీ
14. **ఇండియన్ పోలీస్ సర్వీస్ అధికారి రాజ్‌విందర్ సింగ్ భట్టి ఏ సాయుధ దళానికి డైరెక్టర్ జనరల్‌గా నియమితులయ్యారు?**
    1) బీఎస్ఎఫ్ 2) సీఐఎస్ఎఫ్
    3) సీఆర్‌పీఎఫ్ 4) ఐటీబీపీ
15. **పారిస్ పారాలింపిక్స్ 2024లో ఏ క్రీడకు చెందిన పురుషుల F51 ఈవెంట్‌లో భారతదేశానికి చెందిన ధరంబీర్ బంగారు పతకాన్ని గెలుచుకున్నాడు?**
    1) డిస్కస్ త్రో 2) క్లబ్ త్రో
    3) జావెలిన్ త్రో 4) ఆర్చరీ
16. **2030 నాటికి డేటా సెంటర్ల నుంచి అంచనా వేసిన కార్బన్‌డైఆక్సైడ్ సమానమైన ఉద్గారాలు ఎంత?**
    1) 1 బిలియన్ మెట్రిక్ టన్నులు
    2) 3 బిలియన్ మెట్రిక్ టన్నులు
    3) 4 బిలియన్ మెట్రిక్ టన్నులు
    4) 2.5 బిలియన్ మెట్రిక్ టన్నులు
17. **నేవీ నౌకల కోసం రూపొందించిన 30 mm HEPF షెల్ ఏ నౌకాదళ తుపాకీ?**
    1) AK-630 2) AK-47
    3) AK-203 4) AK-74
18. **ఇటీవల ప్రపంచంలోనే అతిపెద్ద ప్లాస్టిక్ కాలుష్యకారిగా ఏ దేశం అగ్రస్థానంలో నిలిచింది?**
    1) యునైటెడ్ స్టేట్స్ 2) జపాన్
    3) ఇండియా 4) శ్రీలంక
19. **ఆర్మీ ఏ ప్రదేశాల్లో హై-ఆల్టిట్యూడ్ డ్రోన్ ఈవెంట్లను ప్రారంభించింది?**
    1) లడఖ్ 2) స్పిటీ వ్యాలీ
    3) శ్రీనగర్ 4) లేహ్
20. **దేశంలో గిగ్ వర్కర్ల కోసం ఇటీవల ఏ బ్యాంకు GIGA ఫైనాన్షియల్ సర్వీసెస్‌ను ప్రారంభించింది?**
    1) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
    2) హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్
    3) పంజాబ్ నేషనల్ బ్యాంకు
    4) బ్యాంక్ ఆఫ్ బరోడా

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1. 2 | 2. 3 | 3. 4 | 4. 1 |
| 5. 2 | 6. 4 | 7. 1 | 8. 2 |
| 9. 3 | 10. 2 | 11. 4 | 12. 4 |
| 13. 4 | 14. 2 | 15. 2 | 16. 4 |
| 17. 1 | 18. 3 | 19. 4 | 20. 2 |

1. **గ్లోబల్ ఏఐ సమ్మిట్ 2024 ఎక్కడ నిర్వహించారు?**
   1) న్యూఢిల్లీ 2) హైదరాబాద్
   3) బెంగళూరు 4) చెన్నై
2. **భారతదేశం వెలుపల సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ మొదటి ప్రాంతీయ కార్యాలయం ఎక్కడ ప్రారంభించారు?**
   1) ఢాకా 2) దుబాయ్
   3) కొలంబో 4) హైతీ
3. **కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా ఏ దేశ అకౌంటబిలిటీ అథారిటీతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది?**
   1) మలేషియా 2) శ్రీలంక
   3) యునైటెడ్ అరబ్ 4) సింగపూర్
4. **బ్రెయిలీలో భారతదేశపు మొదటి బీమా పాలసీని ఏ సంస్థ ప్రారంభించింది?**
   1) భారతి ఆక్సా హెల్త్ ఇన్సూరెన్స్
   2) స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్
   3) బజాజ్ హెల్త్ ఇన్సూరెన్స్
   4) ఇండో హెల్త్ ఇన్సూరెన్స్
5. **దేశ మొదటి ఫ్యాషన్ ఫోర్‌కాస్టింగ్ చొరవ 'visionxtని ఎవరు ప్రారంభించారు?**
   1) అమిత్ షా
   2) గిరిరాజ్ సింగ్
   3) నిర్మలా సీతారామన్
   4) పీయూష్ గోయల్
6. **టైమ్ మ్యాగజైన్ ఏఐలో అత్యంత ప్రభావవంతమైన వ్యక్తుల జాబితాలో ఏ కేంద్ర మంత్రిని చేర్చారు?**
   1) నిర్మలా సీతారామన్
   2) ఎస్.జైశంకర్
   3) అశ్విని వైష్ణవ్
   4) జ్యోతిరాదిత్య సింధియా
7. **అంతర్జాతీయ సౌర ఉత్సవం 2024 ఏ దేశంలో నిర్వహించారు?**
   1) ఇండియా 2) ఫ్రాన్స్
   3) సింగపూర్ 4) ఇండోనేషియా
8. **డిజిటల్ భారత్ నిధిని దేనికి ప్రత్యామ్నాయంగా స్థాపించారు?**
   1) డిజిటల్ మ్యాన్ ఫండ్
   2) యూనివర్సల్ సర్వీస్ ఆబ్లిగేషన్ ఫండ్
   3) భారత్ డిజిటల్ సేవ్ ఫండ్
   4) ఆల్ ఇండియా డీజీ సేవ
9. **సెమీకండక్టర్ సెక్టార్ కోసం భారత్ ఇటీవల ఏ దేశంతో భాగస్వామిగా ఉంది?**
   1) నేపాల్ 2) మలేషియా
   3) సింగపూర్ 4) ఫ్రాన్స్
10. **సామాజిక మార్పు కోసం వ్యవస్థలను బలోపేతం చేసే లక్ష్యంతో పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ ఎవరితో ఒప్పందం కుదుర్చుకుంది?**
    1) పాలసీ కమిషన్
    2) వరల్డ్ బ్యాంకు
    3) యునిసెఫ్ ఇండియా
    4) యునెస్కో

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1. 2 | 2. 2 | 3. 3 | 4. 2 |
| 5. 2 | 6. 3 | 7. 1 | 8. 2 |
| 9. 3 | 10. 3 | | |


సత్యనారాయణ
టాపర్స్ ఇన్‌స్టిట్యూట్,
దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్
9652578639




### విద్య, ఉద్యోగ సమాచారం

**ఎన్ఎల్‌సీ ఇండియాలో...**

ఎన్ఎల్‌సీ ఇండియా లిమిటెడ్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 167
- పోస్టులు: గ్రాడ్యుయేట్ ఎగ్జిక్యూటివ్ ట్రెయినీ
- ఎంపిక: గేట్-2024 స్కోర్ ద్వారా
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- వెబ్‌సైట్: www.nlcindia.in

**బెల్‌లో...**

భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బెల్)లో రెగ్యులర్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 11
- పోస్టులు: అసిస్టెంట్ మేనేజర్, ప్రొబేషనరీ ఆఫీసర్
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: అక్టోబర్ 30
- వెబ్‌సైట్: https://bel-india.in

**ఐటీబీపీలో...**

ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్ (ఐటీబీపీ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 345
- పోస్టులు: సూపర్ స్పెషలిస్ట్ మెడికల్ ఆఫీసర్స్ (సెకండ్-ఇన్-కమాండ్/ డిప్యూటీ కమాండెంట్), మెడికల్ ఆఫీసర్స్ (అసిస్టెంట్ కమాండెంట్)
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: నవంబర్ 14
- వెబ్‌సైట్:www.recruitment.itbpolice.nic.in

**ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్**

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్: కరెంట్ అఫైర్స్

కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.